GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595


HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 02-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# రంగుల కేళి..!

- -మోదుగపూల వసన్తాహేళ
- -వసంతంలో తొలి పండుగ
- -వేడుకలకు సిద్ధమైన చిన్నా.. పెద్దా..
- -సహజ రంగులే మేలు -రసాయనాలతో హాని
- -నేడే హోలీ!



రంగుల పండగ రానే వచ్చింది. శిశిరను సాగనంపుతూ వసంతానికి ఆహ్వానించే సందర్భంలో వచ్చే హోలీ వేడుకకు సమయమైంది. ప్రకృతితో అనుబంధం పెనవేసుకున్న రంగుల కేళి హోలీ అడుకోవడానికి చిన్నా.. పెద్దా తేడా లేకుండా సిద్దమయ్యారు. నూతన నవధాన్యాలతో తయారు చేసిన వంటకాలను మత, మతారాలకు అలంకరిస్తారు. ఊరి పొలిమేర వరకు వాయిద్యాల మధ్య ఊరేగిస్తూ తీసుకెళ్తారు. సంస్కృతి సంప్రదాయ బద్దంగా భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి దహనం చేస్తారు...





# ఏరియా లో దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలు

**కొత్తగూడెం సింగరేణి**

సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయము లో స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడకను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... ఉన్నత విలువలకు, నీతి నిజాయితీలకు ప్రతిరూపంగా మాజీ స్పీకర్ కీర్తిశేషులు దుద్దిళ్ల శ్రీపాదరావు నిలుస్తారని, ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభకు స్పీకర్ గా వ్యవహరించి అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులతో మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి అని కొనియాడారు. దుద్దిళ్ల శ్రీపాదరావు ఇప్పుడు ఉన్న మంథని శాసనసభ్యులు ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు తండ్రి అని, రాజకీయాల్లో ఉన్నత విలువలకు పట్టం కట్టిన తెలంగాణ ప్రాంత నేతగా ఆయన ప్రజల మనసుల్లో చిరకాలం గుర్తుండిపోతారని, తన రాజకీయ జీవితం మొత్తం ప్రజలకు అంకితం చేసి, ప్రజాసేవకే ప్రథమ ప్రాధాన్యత ఇచ్చారని, ప్రతిపక్షాలు కూడా ఆమోదించి ప్రశంసించిన స్పీకర్ గా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే. గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, అధికారుల సంఘం అధ్యక్షుడు ఎం.వి నరసింహారావు, ఏజిఎం ( ఫైనాన్స్) ఈ.భీభాత్స, ఎజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, జిఎం కార్యాలయంలోని వివిధ విభాగాధిపతులు, ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.



# సింగరేణిలో 2025-26 వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం నెరవేరేనా..?




**మంచిర్యాల, (క్రైమ్ మిర్రర్):** దేశవ్యాప్తంగా అత్యుత్తమ ప్రభుత్వ రంగ సంస్థగా గుర్తింపు పొందిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఈ ఆర్థిక సంవత్సరం (202526) కు 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. అయితే ఆర్థిక సంవత్సరం ముగింపుకు చేరువవుతున్నప్పటికీ, ఇప్పటివరకు సాధించిన ఉత్పత్తి లక్ష్యానికి గణనీయంగా తక్కువగానే ఉండటంతో వార్షిక లక్ష్యం నెరవేరుతుందా..? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఫిబ్రవరి నెలాఖరు వరకు 11 నెలల వ్యవధిలో సింగరేణి సాధించిన మొత్తం బొగ్గు ఉత్పత్తి 5,27,04,208 టన్నులు మాత్రమే. ఇది మొత్తం లక్ష్యంలో 81 శాతం కాగా, ఇంకా 19 శాతం లోటు స్పష్టంగా కనిపిస్తోంది. వార్షికంగా 6,46,80,051 టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను ఇప్పటివరకు సుమారు 5,27,04.209 ( 81 శాతం ) మిలియన్ టన్నుల బొగ్గు మాత్రమే ఉత్పత్తి జరిగింది.

**బొగ్గు ఉత్పత్తి కి మార్చి నెలే చివరి ఆశ..........**

వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు ఇప్పుడు మిగిలినది మార్చి నెలలోని కొన్ని రోజులు మాత్రమే. తాజా లెక్కల ప్రకారం ఇప్పటివరకు సుమారు 64.68 మిలియన్ టన్నుల ఉత్పత్తి మాత్రమే నమోదైంది. ఇంకా 7.32 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాల్సి ఉంది. మిగిలిన రోజుల్లో ఈ స్థాయి ఉత్పత్తి సాధించడం సింగరేణికి పెద్ద సవాలుగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి అధికారుల వరకు తీవ్ర ఒత్తిడి నెలకొన్నట్లు సమాచారం.

పరిపాలనా మార్పులు ప్రభావమా...?

ఈ ఆర్థిక సంవత్సరంలో ముగ్గురు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్లు మారడం కూడా క్షేత్రస్థాయిలో స్పష్టమైన మార్గదర్శకాలు, సమన్వయం కొంత మేరకు ఆలస్యమయ్యే పరిస్థితిని తీసుకొచ్చిందని పరిశీలకులు భావిస్తున్నారు. ( అదే విధంగా కార్మికుల గైర్హాజర్లు కూడా ) ఇది నేరుగా బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి సంబంధం లేకపోయినా, అమలు స్థాయిలో ప్రభావం చూపిందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

**12 ఏరియాల్లో జరిగిన బొగ్గు ఉత్పత్తి (టన్నుల్లో) వివరాలు**

సింగరేణి వ్యాప్తంగా 12 ఏరియాల్లో అండర్‌గ్రౌండ్, ఓపెన్‌కాస్ట్ గనుల ద్వారా బొగ్గు ఉత్పత్తి కొనసాగుతోంది. ఫిబ్రవరి వరకు వచ్చిన ఏరియా వారీ గణాంకాలు ఉత్పత్తిలో తీవ్ర అసమతుల్యతను స్పష్టంగా చూపుతున్నాయి. ఏరియా వారీగా ఫిబ్రవరి వరకు ఉత్పత్తి (టన్నుల్లో) వివరాలు ఇలా ఉన్నాయి .

కొత్తగూడెం : లక్ష్యం 90,36,708 సాధన 83,38,840 (92 శాతం )

సత్తుపల్లి : లక్ష్యం 50,80,625 సాధన 51,29,609 (101 శాతం )

ఎల్లందు : లక్ష్యం 44,28,875 సాధన 22,81,610 (52 శాతం )

మణుగూరు : లక్ష్యం 1,03,79,646 సాధన 95,10,066 (92 శాతం )

బెల్లంపల్లి : లక్ష్యం 31,37,500 సాధన 30,92,598 (99 శాతం )

మందమర్రి : లక్ష్యం 25,13,646 సాధన 17,06,867 (68 శాతం )

శ్రీరాంపూర్ : లక్ష్యం 59,23,971 సాధన 41,22,323 (70 శాతం )

రామగుండం1 : లక్ష్యం 40,65,429 సాధన 33,91,788 (83 శాతం )

రామగుండం2 : లక్ష్యం 86,97,179 సాధన 80,11,923 (92 శాతం )

రామగుండం3 : లక్ష్యం 58,55,417 సాధన 43,25,412 (74 శాతం )

అడ్రియాల ప్రాజెక్ట్ : లక్ష్యం 13,79,213 సాధన 1,55,762 (11 శాతం )

భూపాలపల్లి : లక్ష్యం 41,81,842 సాధన 26,37,843 (63 శాతం )

వెనుకబాటుకు కారణాలను పరిగణ లోకి తీసుకుంటే ..ఈ గణాంకాలను పరిశీలిస్తే, ముఖ్యంగా అండర్‌గ్రౌండ్ గనుల్లో బొగ్గు ఉత్పత్తి తీవ్రంగా తగ్గడం ప్రధాన కారణంగా కనిపిస్తోంది. అంతేకాకుండా, కొన్ని ఏరియాల్లో వాస్తవ పరిస్థితులకు మించి లక్ష్యాలను నిర్ధారించడం, వర్షాలు, యంత్రాల మరమ్మతులు, కార్మిక సమస్యలు, నిర్వహణ లోపాలు, వంటివి కూడా ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం చూపినట్లు అధికారులు చెబుతున్నారనే కంటే భావిసున్నారని చెప్పవచ్చు .పెద్ద ఏరియాలపైనే భారం పడింది .వార్షిక లక్ష్యంలో ఏర్పడిన లోటును భర్తీ చేయాలంటే, ఎక్కువ గనులు, ఎక్కువ కార్మికులు ఉన్న శ్రీరాంపూర్, మందమర్రి, భూపాలపల్లి, రామగుండం -1,2,3 ఏరియాలు వంటి పెద్ద ఏరియాలు లక్ష్యాన్ని మించి ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉంది. అయితే ఈ ఏరియాలే ఇప్పటివరకు లక్ష్యానికి గణనీయంగా వెనుకబడి ఉండటంతో, మిగిలిన రోజుల్లో లోటు పూడ్చడం కష్టసాధ్యమేనని కార్మిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రస్తుత నూతన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పర్యవేక్షణలో అధికారులు ఎలాంటి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తారు? మార్చి నెలలో అసాధారణ స్థాయిలో ఉత్పత్తి సాధ్యమవుతుందా? లేక మరో ఏడాది సింగరేణి వార్షిక ఉత్పత్తి లక్ష్యం చేజారిపోతుందా? అన్నది వేచి చూడాల్సిందే. మొత్తానికి, సింగరేణిలో 2025-26 వార్షిక బొగ్గు ఉత్పతి సాధన భవితవ్యం పూర్తిగా మార్చి నెల పనితీరుపైనే ఆధారపడి ఉంది మరి .



# శ్రీ కృష్ణ భగవానుని స్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే

**ఇల్లందు, (క్రైమ్ మిర్రర్):** మండలంలోని నాయకులగూడెం, కొమరారం గ్రామాలలో సోమవారం జరిగిన శ్రీశ్రీశ్రీ రుక్మిణి సమేత సంతాన వేణుగోపాలస్వామి, శ్రీ రుక్మిణి సత్యభామ శ్రీ కృష్ణభగవానుని స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరయ్యారు. కళ్యాణ మహోత్సవంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, కొమ్ముగూడెం సర్పంచ్ తాటి యశోద రాంబాబు, నాయకులు కున్సోత్ రాము, కిన్నెర నర్సయ్య, దండుగుల శివ, తారాచంద్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో బాలికలకు హెచ్పీవీ వ్యాక్సినేషన్ ప్రణాళికలు సిద్ధం

**మంచిర్యాల, (క్రైమ్ మిర్రర్):** గర్భాశయ క్యాన్సర్‌ను పూర్తిగా నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుము బిగించింది. ఇందులో భాగంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అవగాహన కార్యక్రమాల కోసం పోస్టర్లు, ఫ్లెక్సీలను విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) చంద్రయ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలో 14 సంవత్సరాలు నిండిన 15 సంవత్సరాలలోపు ఉన్న సుమారు 8వేల 184 మంది బాలికలకు హెచ్పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ వ్యాక్సిన్ ఒక్క డోసుగా ఎడమ చేతికి ఇస్తామని, వ్యాక్సిన్ ఇచ్చిన తర్వాత గుర్తింపుకోసం చూపుడు వేలికి ఇంకు పెట్టి, వివరాలను యూవిన్ పోర్టల్‌లో నమోదు చేస్తామని, ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం మూడు నెలల పాటు కొనసాగుతుందని, అనంతరం జాతీయ టీకాల కార్యక్రమంలో కలుపుతామని తెలిపారు. పాఠశాలల్లో తల్లిదండ్రులుఉపాధ్యాయుల సమావేశం (పేరెంట్స్ టీచర్ మీటింగ్) నిర్వహించిన తరువాత, తల్లిదండ్రులకు వ్యాక్సిన్ ఉపయోగాలపై పూర్తి అవగాహన కల్పించి బాలికలకు టీకా వేస్తామని, వ్యాక్సిన్ వేయించుకునే బాలికలు తప్పనిసరిగా టిఫిన్ లేదా భోజనం చేసి రావాలని, ఖాళీ కడుపుతో టీకా వేసుకోరాదని సూచించారు. టీకా వేసుకున్న అనంతరం అరగంట పాటు వ్యాక్సిన్ కేంద్రంలోనే ఉండాలని తెలిపారు. ఈ వ్యాక్సినేషన్ పూర్తిగా స్వచ్ఛందమని, ఎవరినీ బలవంతం చేయబోమని, తల్లిదండ్రుల సమ్మతితోనే బాలికలకు టీకా వేస్తామని స్పష్టం చేశారు. అనారోగ్యంతో ఉన్నవారు, అలర్జీలు ఉన్న బాలికలకు వ్యాక్సిన్ వేయబోమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మాతా, శిశు సంరక్షణ కేంద్రాలు, పిపి యూనిట్లు, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు (చెన్నూరు, బెల్లంపల్లి, లక్షెట్టిపేట) మరియు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, వైద్యాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి వినతిపత్రం అందజేసిన అల్లందేవిచెర్వు సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్

**చిమిర్యాల సర్పంచ్ ఉప్పల రమేష్ గౌడ్**



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 02(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని అల్లందేవిచెర్వు,చిమిర్యాల గ్రామాలలో గెలిచిన బిజెపి సర్పంచులు వారి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఆయా గ్రామాల సర్పంచులు సుర్వి సౌజన్య రాజుగౌడ్, ఉప్పల రమేష్ గౌడ్ సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని హైదరాబాద్లోని వారి నివాసంలో కలిసి వినతి పత్రాలు అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో అల్లందేవిచెర్వు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ సమస్యలను వివరిస్తూ గ్రామపంచాయతీ పరిధిలోని నాగవారిగూడెం,గొల్లగూడెం గ్రామాలకు బీటీ రోడ్డు లేక ఆ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను పరిష్కరించడం కోసం వెంటనే బీటీ రోడ్డు వేయాలని కోరడం జరిగింది,అదేవిధంగా మా గ్రామంలో 460 రేషన్ కార్డులు ఉన్నా కూడా మా గ్రామ ప్రజలు రేషన్ సరుకులు తెచ్చుకోవడానికి సర్వేల్, కోతులాపురం గ్రామాలకు వెళ్ళవలసిన దుస్తితి ఉన్నదని,దాని పరిష్కారం కోసం అల్లందేవిచెర్వు గ్రామంలో వెంటనే రేషన్ షాపును ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది,అదేవిధంగా గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని,మహిళా సమాఖ్య భవనం మంజూరు చేయాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కోసం నిధులను కేటాయించాలని, అంగన్వాడి స్కూల్ బిల్డింగ్ కొరకు నిధులను మంజూరు చేయాలని,ఆహార ధాన్యాల నిలువ కోసం ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ భవనం మంజూరు చేయాలని కోరడం జరిగింది.ఐచిమిర్యాల సర్పంచ్ ఉప్పల రమేష్ గౌడ్ మాట్లాడుతూ చిమిర్యాల గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం,బీసీ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం,స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం,చిమిర్యాల నుండి కోతిలాపురం గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణం, వీధిలైట్ల ఏర్పాటుకు సహకరించాలని ఎమ్మెల్యే ని కోరడం జరిగింది,దానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అతి త్వరలో అల్లందేవిచెర్వు, చిమిర్యాల గ్రామాలలో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించి ఆ రెండు గ్రామాల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## ప్రజాసేవకు ప్రాణాలర్పించిన నాయకుడు శ్రీపాదరావు : గుజ్జుల లావణ్య శంకర్

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** తెలుగు రాజకీయాల్లో దుద్దిళ్ల శ్రీపాదరావుది ప్రత్యేకమైన చరిత్ర. ఆయన వ్యక్తిత్వమే ప్రజలకు దగ్గర చేసింది. ఇప్పటికీ జనాల గుండెల్లో నిలిచేలా చేసిన శ్రీపాదరావు 89వ జయంతి సందర్భంగా అంబట్ పల్లి గ్రామ సర్పంచ్ గుజ్జుల లావణ్య శంకర్ గ్రామ పంచాయతీ ఆవరణలో శ్రీపాదరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుజ్జుల లావణ్య శంకర్ మాట్లాడుతూ..రాజకీయ చరిత్రలో కొంతమంది నాయకులు పదవుల వల్ల కాదు, తమ వ్యక్తిత్వం వల్ల గుర్తుండిపోతారు. అధికారపు మెరుపులు క్రమంగా మసకబారినా, వారు అందించిన విలువల వెలుగు మాత్రం చిరస్థాయిగా నిలుస్తుంది. తెలుగు నేలపై అలాంటి వెలుగులు పంచిన నాయకుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని అన్నారు.



# స్వర్గీయ భీమిడి మోహన్ రెడ్డి సేవలు మరువలేనివి

**చౌటుప్పల్,మార్చి 03, క్రైమ్ మిర్రర్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ భీమిడి మోహన్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని టిడిపి మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య అన్నారు. సోమవారం స్వర్గీయ భీమిడి మోహన్ రెడ్డి 29వ వర్ధంతి కార్యక్రమమును స్థానిక పట్టణ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ భీమిడి మోహన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ... భీమిడి మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ కార్యకర్తలలో మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు స్వర్గీయ ఎలిమినేటి మాధవ రెడ్డి అణుంగ శిష్యునిగా మంచి పేరు తెచ్చుకున్నారని బడుగు లక్ష్మయ్య గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల మండలం టిడిపి ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, చౌటుప్పల్ పట్టణ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు యాట వెంకటేశం, టిడిపి మండల కార్యనిర్వా కార్యదర్శి తడక కోటేష్, మున్సిపల్ కమిటీ సభ్యులు చెరుకు అశోక్ గౌడ్,మండల నాయకుడు అంతటి కిష్టయ్య పాల్గొన్నారు.






## ద్యారంగంలో విశేష కృషికి అరుదైన గౌరవం

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** విద్య, సామాజిక సేవా రంగాల్లో అందిస్తున్న సేవలకుగాను జయశంకర్ జిల్లా మహాదేవపూర్ రైసింగ్ స్టార్ స్కూల్ కరస్పాండెంట్ మంజుల కు గౌరవ డాక్టరేట్ లభించింది. ఆదివారం చెన్నైలో జరిగిన ఇంటర్నేషనల్ తమిళ్ కల్చరల్స్ యూనివర్సిటీ నుండి మహాదేవపూర్ రైసింగ్ స్టార్ హై స్కూల్ కరెస్పాండంట్ మంజులకి విద్యారంగంలో చేసిన సేవకి డాక్టర్ అఫ్ ఎడ్యుకేషన్లకి సంబంధించి డాక్టరేట్తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫార్మర్ సివిల్ జడ్జి డా.వెంకటేశన్, డా.నిరోషా, ఛాన్సెలర్ డా.నాగరాజన్, డైరెక్టర్ అఫ్ లీగల్ అడ్వైసర్ బోర్డు వైస్ ఛాన్సెలర్ డా.మణికండ రాజా చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా పొందారు. గతంలో మంజులకి సావిత్రి బాయ్ పూలె అవార్డు, నంది అవార్డు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, స్కూల్ అఫ్ ఎక్సలెన్స్ అవార్డు ఇలా ఎన్నో అరుదైన గౌరవ అవార్డులు పొందడం జరిగింది. గౌరవ డాక్టరేట్ డిగ్రీ కేవలం ఒక ఉత్సవ బిరుదు కంటే ఎక్కువ, ఇది శ్రేష్ఠత, నాయకత్వం మరియు సామాజిక ప్రభావం యొక్క ఆదర్శాలను సూచిస్తుంది. విద్యా సంస్థలు తమ రంగాలలో అత్యుత్తమ సేవ లేదా అద్భుతమైన విజయాలు చూపిన వ్యక్తులకు ఈ గౌరవాన్ని అందిస్తాయి. మండలానికి చెందిన మంజుల కి డాక్టరేట్ రావడం పట్ల మండలంలోని పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేసారు.

## మహానేత శ్రీపాద రావు జయంతి వేడుకలు

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు 89వ జయంతి సందర్భంగా కాళేశ్వరం ప్రధాన కూడలిలోని శ్రీపాదరావు విగ్రహం వద్ద కాళేశ్వరం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పవన్ శర్మ మాట్లాడుతూ శ్రీపాద రావు సర్పంచ్ గా, సమితి అధ్యక్షునిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభపతి గా మంథని ప్రాంతానికి ఎన్నో సేవలు అందించారని, రైతులకు లోన్లు, ట్రాన్స్ఫార్మర్లు ఇప్పించి, సాగునీరు అందించి అండగా నిలిచారని, ఈ ప్రాంతంలో ఉన్నటువంటి యువతీ యువకులకు మంచి విద్యా ఉద్యోగం కల్పించాలని, ప్రతి మారుమూల గ్రామానికి రోడ్డు సౌకర్యం, తాగునీరు అందించడం కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు.





# చౌటుప్పల్ లో ఎక్సైజ్ కార్యాలయం ఏర్పాటు చేయాలి ఎమ్మెల్సీకి వినతి

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 02(క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ పట్టణంలో ఎక్సైజ్ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి సంఘం నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఎక్సైజ్ సంబంధిత పనుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని దీనివల్ల లైసెన్సుల పునరుద్ధరణలు ఆలస్యం అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చౌటుప్పల్ పరిసర మండలాలకు కూడా పట్టణం కేంద్ర బిందువుగా ఉండడంతో ఇక్కడ కార్యాలయం ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుర్వి నరసింహ,రాములు గీత పనివారల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హోలీ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



**చౌటుప్పల్. మార్చి 03. క్రైమ్ మిర్రర్:** హోలీ పండుగను పురస్కరించుకొని ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సంతోషాల నడుమ నిర్వహించుకోవాలని మూడవ వార్డు కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి కోరారు. ముఖ్యంగా ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని, రసాయన రంగులను ఉపయోగించవద్దని వారు పేర్కొన్నారు. హోలీ పండుగను సహజసిద్ధమైన రంగులతో ఇతరుల అంగీకారంతో భద్రత ప్రమాణాలను పాటిస్తూ ప్రశాంతంగా సంతోషంగా జరుపుకోవాలన్నారు. యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలను గమనిస్తూ వారికి సరైన పద్ధతిని తెలియజేయాలని సూచించారు.యువత కూడా అన్ని జాగ్రత్తలు పాటించాలని,సోదర భావంతో హోలీ పండుగను జరుపుకోవాలని తెలిపారు.గుర్తు తెలియని వారిపై, ప్రయాణికులపై రంగులు చల్లవద్దని సూచిస్తూ, కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రకృతి ఒడిలో హోలీ.. రసాయన రంగులకు స్వస్తి పలుకుదాం.

**ఆకతాయిలపై ఉక్కుపాదం.. మహిళల భద్రతకు షీ టీమ్స్ పహారా.**

**నీటి ప్రమాదాల పట్ల అప్రమత్తత..తల్లిదండ్రులకు ఎస్పీ పవార్ విజ్ఞప్తి.**



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** హోలీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శుభాకాంక్షలు తెలిపుతూ, హోలీ పండుగను సాంప్రదాయబద్ధంగా, పరస్పర గౌరవంతో, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు. హోలీ వేడుకల సందర్భంగా.. సహజసిద్ధమైన రంగులను మాత్రమే ఉపయోగించాలని, హానికరమైన రసాయనిక రంగులను వాడకూడదని ఆయన సూచించారు. ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా బలవంతంగా రంగులు చల్లడం, నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలు చేయరాదని హెచ్చరించారు. ప్రార్థనా మందిరాలు, ప్రజా ప్రదేశాలు, రహదారులపై, వాహనదారులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించవద్దని తెలిపారు. మహిళల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే, కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇందుకోసం జిల్లాలో షీ టీమ్ బృందాలను ప్రత్యేకంగా మోహరింపజేసి, ప్రధాన కూడళ్లలో, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పండుగ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లకూడదని, చిన్నపిల్లలను అటువంటి ప్రదేశాలకు తీసుకెళ్లరాదని విజ్ఞప్తి చేశారు. లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు సృష్టించినా, అసత్య ప్రచారం చేసినా, సామాజిక మాధ్యమాల ద్వారా అపోహలు వ్యాప్తి చేసినా, కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలందరూ కలిసిమెలిసి, పరస్పర గౌరవంతో, సురక్షితంగా సహజ సిద్ధమైన హోలీ పండుగను జరుపుకొని, పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# అంగన్వాడి ఆటస్థలంకు భూమి ఇవ్వడం అభినందనీయం: సర్పంచ్ మురళీకృష్ణ



గుంట భూమి విరాళంగా ఇచ్చిన మాజీ సర్పంచ్ ఇరిగి యాదయ్య

**భూ దాతకు పాలకవర్గం ఆధ్వర్యములో సన్మానం**

**యాదయ్య ను ఆదర్శంగా సుకోవాలి**

**గ్రామస్తులు గ్రామ అభివృద్ధికి పాటుపడాలి**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సర్పంచ్ నకిరేకంటి మురళీకృష్ణ అన్నారు..మునుగోడు మండల పరిధిలోని సోలిపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ,పిల్లలకు ఆట స్థలం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. విషయం గమనించిన మాజీ సర్పంచ్ ఇరిగి యాదయ్య , అంగన్వాడి కేంద్రం ఆట స్థలము కు ఒక గుంట భూమిని విరాళంగా అందజేసి దాతృత్వం చాటుకున్నారు..సర్పంచ్ నకిరేకంటి మురళీకృష్ణ ఆధ్వర్యములో సమావేశం ఏర్పాటు చేసి బూదాత అయినటువంటి ఇరిగి యాదయ్య ను గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు..గ్రామ అభివృద్ధికి తనవంతుగా అంగన్వాడి కేంద్రంకు గుంట భూమి ఇవ్వడం అభినందనీయం అన్నారు.గ్రామస్తుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు..ప్రతి ఒక్కరు గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఇరిగి యాదయ్య ను గ్రామస్తులు ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు.....భూ దాత మాజీ సర్పంచ్ యాదగిరి మాట్లాడుతూ గతంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.ప్రతి ఒక్కరు గ్రామ అభివృద్ధికి ముందుకు రావాలని కోరారు..మాజీ సర్పంచ్ లు,పాలకవర్గం సభ్యులు పాల్గొని అభినందించారు.. భూదాత ఇరిగి యాదయ్య అంగన్వాడి పిల్లలకు పలకలు, ఆట వస్తువులు అందజేశారు.ఉపసర్పంచ్ నకిరేకంటి వనజ, వార్డ్ సభ్యులు నకిరేకంటి రమేష్, మహేందర్, సైదులు ఇరిగి కవిత,గ్రామస్తులు నకిరేకంటి నరసింహ మేడిపల్లి లింగయ్య ,రాజయ్య, అంగన్వాడి టీచర్ కళమ్మ ,ఆశా వర్కర్ మమత, ఫీల్డ్ అసిస్టెంట్ ధనలక్ష్మి,యువత,గ్రామస్తులు పాల్గొన్నారు..

## మౌలాలి 'ప్రజావాణి'కి 3 ఫిర్యాదులు

**క్రైమ్ మిర్రర్,మల్కాజిగిరి :** మౌలాలి సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మూడు ఫిర్యాదులు అందినట్లు డిప్యూటీ కమిషనర్ గోపాలరావు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రజా వాణి కార్యక్రమం లో వచ్చిన ఫిర్యాదుల్లో రెండు ఆస్తి పన్ను (ప్రాపర్టీ టాక్స్)కు సంబంధించినవి కాగా, మరొకటి విద్యుత్ విభాగానికి చెందినదని ఆయన పేర్కొన్నారు.అందిన ఫిర్యాదులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తక్షణమే పరిష్కరించేలా సంబంధిత విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు డిసి వెల్లడించారు.ప్రతి సోమవారం మౌలాలి సర్కిల్ కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో ప్రజలు తమ ఫిర్యాదులను, సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.





## కండర క్షీణిత బాధితులు 15000 పెన్షన్ ఇవ్వాలి

**ఎమ్మెల్సీ నెలికంటి సత్యంకి వినతి**

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 02(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలో లింగం వారి గూడెంలో బస్సు పునరుద్ధరణకు విచ్చేసిన ఎమ్మెల్సీ నెలికంటి సత్యం కి తెలంగాణ వ్యాప్తంగా కండర క్షీణిత బాధితులు 3500 పైచిలుకు ఉన్నారు పక్క రాష్ట్రంలో ఇస్తున్నట్టుగా 15000 పెన్షన్ ఇవ్వాలని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని అలాగే కదల్లేని తీవ్ర వైకల్యం కలిగిన దివ్యాంగులు మౌలిక సదుపాయాలకు దూరమై ఇబ్బంది పడుతున్న సందర్భంగా చౌటుప్పల్ చుట్టూరా ఉన్న కండరాల క్షిణిత బాధితుల కోసం కొంత స్థలం కేటాయించాలని తెలంగాణ మస్కులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,ఎస్డిడబ్ల్యూఎస్ అధ్యక్షులు బాలకృష్ణ కత్తుల ఎమ్మెల్సీ నెలికంటి సత్యం కి వినతిపత్రం అందజేయడం జరిగింది

## కేసీఆర్ హయాంలోనే తెలంగాణలో సంక్షేమానికి స్వర్ణయుగం

**కడ్తాల్ లో ముందస్తు హోళీ వేడుకల నిర్వహణ**

**కేసీఆర్ చిత్రపటానికి రంగులు చల్లి హోళీ అభిమానాన్ని చాటిన మహిళలు**

**ప్రజాభిమానం ఉన్న నాయకుడు కేసీఆర్ : ఎల్ ఎన్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** రంగారెడ్డి జిల్లా, కడ్తాల్ మండల కేంద్రంలో ముందస్తు హోళీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఏర్పాటుచేసిన ముందస్తు హోళీ వేడుకలలో కేసీఆర్ చిత్ర పటానికి అభిమానులు, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కేసీఆర్ చిత్రపటానికి రంగులు చల్లి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ.. మహిళా సంక్షేమ పథకాలు కెసిఆర్ హయాంలోనే బాగున్నాయని, కేసిఆర్ జిందాబాద్ అంటూ, మళ్ళీ కేసీఆర్ ఏ కావాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ హోళీ వేడుకలలో కేసీఆర్ అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కెసిఆర్ కి తమ అభిమానాన్ని చాటడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యుడు రవి నాయక్, ఉద్యమకారుడు లక్ష్మణ చారి, గురిగళ్ల రామచంద్రయ్య, మూడ అశోక్, మిర్యాణం సంతోష్, అమృతం పాండు, మహేష్, సురేష్, ప్రశాంత్, కరుణాకర్, రాఘవ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ విధివిధానాలు వెంటనే విడుదల చేయాలి

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** నూతన ఆరోగ్య పథకం. ఈ హెచ్ స్ విధి విధానాలు వెంటనే విడుదల చేయాలి ఎన్షనర్లు మరియు ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకం. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ విధివిధానాల ఉత్తర్వులు వెంటనే విడుదల చేసి ప్రభుత్వం మాట నిలుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య టి వేణు ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈరోజు పెన్షనర్స్ భవన్లో జరిగిన ఖమ్మం నగర శాఖల జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర కార్యదర్శిగా ఖమ్మం జిల్లా నుండి ఎన్నికైన దుబ్బాకుల శ్రీనివాసరావు అభినందన సభలో వారు పాల్గొని మాట్లాడుతూ నూతన ఆరోగ్య పథకంలో భాగంగా వైద్య చికిత్స నిబంధనల అమలు జీవోలను విడుదల చేయాలని అదే విధంగా పెన్షనర్ల పెండింగ్ బకాయిల కోసం ప్రతినెలా ప్రభుత్వం విడుదల చేస్తున్న 700 కోట్లు ఏమాత్రం సరిపోనందున ప్రతినెల 1500 కోట్లు విడుదల చేసి పెన్షనర్ల దీర్ఘకాలిక బకాయిల చెల్లింపుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ నెలలో అసెంబ్లీ సమావేశాలు జరగనున్నందున పెన్షనర్ల ఆందోళనకు తావు లేకుండా సమస్యలు పరిష్కరించాలని అన్నారు. అనంతరం జిల్లా కమిటీ మరియు ఖమ్మం నగర నాలుగు శాఖల బాధ్యులు కలిసి దుబాకుల వెంకటేశ్వర్లను సన్మానించారు. ఈ సందర్భంగా వారు




మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తనపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ నాయకులు ఆర్ వెంకటనారాయణ ఎస్ పూర్ణచందర్రావు పి సాంబశివరావు ఆర్ దుర్గా దేవి టి జనార్దన్ కాజా మొయినుద్దీన్ ఉపేందర్ రావ్ జానయ్య తో పాటు ఖమ్మం నగర శాఖల నాయకులు పి బసవరావు యు వెంకటేశ్వర్లు సిహెచ్ బాబు ఆదినారాయణ నాగేశ్వరరావు రాధాకృష్ణ రమేష్ రమణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాల సేవల అనంతరం ఘన వీడ్కోలు.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**నలుగురు ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** దీర్ఘకాలం ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించి, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఘనంగా వీడ్కోలు పలికారు. కలెక్టరేట్ లో 2026 ఫిబ్రవరిలో పదవి విరమణ పొందిన నలుగురు ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు. పశు సంవర్ధక శాఖ లో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ గా పని చేసిన వి. మల్లేశ్వరి, పంచాయతీరాజ్ శాఖకు చెందిన టైపిస్టు షేక్ జానీ మియా, సోషల్ వెల్ఫేర్ శాఖలో వంటమనిషిగా పనిచేసిన పి. అంజమ్మ, వైద్య, ఆరోగ్య శాఖలో కార్యాలయ సబార్డినేట్ గా పనిచేసిన గిరిజ ల పదవి విరమణ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న



అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ తర్వాత వారు జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం పదవి విరమణ పొందిన సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, పదవి విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అప్పారెడ్డిపల్లిలో బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే కశిరెడ్డి ప్రత్యేక పూజలు..

**క్రైమ్ మిర్రర్ (రంగారెడ్డి జిల్లా ప్రతినిధి):** మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి, ప్రాంత ప్రజల శ్రేయస్సు కోసం స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో అప్పారెడ్డిపల్లి సర్పంచ్ కాస సత్యనారాయణ, ఆలయ చైర్మన్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భట్టు కిషన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఉడుతల యాదయ్య, వార్డ్ సభ్యులు విష్ణు వర్ధన చారి, కాస వెంకటేష్ తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయని, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారని నిర్వాహకులు తెలిపారు.



ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చరాని గ్రామస్తులు పేర్కొన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

-ముస్లిం సోదరులకు మంత్రి పొంగులేటి రంజాన్ శుభాకాంక్షలు


-కూసుమంచిలో ఘనంగా ఇఫ్తార్ విందు

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** కూసుమంచి మత సామరస్యానికి, సోదరభావానికి ఇఫ్తార్ విందులు వేదికలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలోని శివాలయం రోడ్డులో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి మంత్రి విందులో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రంజాన్ పవిత్ర మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ, ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# టాస్క్ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ విజయవంతం

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి


**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు టాస్క్ కెరియర్ గైడెన్స్ అండ్ ప్లేస్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఆప్టిట్యూడ్ రీజనింగ్ లో విద్యార్థులకు ఇచ్చిన శిక్షణ విజయవంతంగా పూర్తి చేసినట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి అన్నారు. మాస్టర్ ట్రైనర్ టి వెంకటేష్ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఆప్టిట్యూడ్ రీజనింగ్ ప్రశ్నలు సులువుగా పరిష్కరించే విధంగా మెళకువలు నేర్పించారని తెలిపారు. ఈ శిక్షణ విద్యార్థులందరికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ నారాయణస్వామి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి వెంకటేశ్వరరెడ్డి అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ రమేష్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రజాసేవకు ప్రాణాలర్పించిన నాయకుడు శ్రీపాదరావు : చల్ల రమేష్ రెడ్డి

- గ్రామశాఖ అధ్యక్షుడు చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు

- రాష్ట్ర రాజకీయాల్లో చిరస్మరణీయుడు..అజాత శత్రువు శ్రీపాదరావు : చల్ల రమేష్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** శ్రీపాదరావు జీవితం ఒక స్పష్టమైన సందేశం ఇస్తుంది. అధికారాన్ని సంపాదించడం సులభమే కానీ, విశ్వాసాన్ని సంపాదించడం కష్టం. పదవి తాత్కాలికం. ప్రజల మనసుల్లో నిలిచే విశ్వాసమే శాశ్వతం అని శ్రీపాదరావు నిరూపించారు. సర్పంచ్ నుంచి శాసనసభ పీఠం వరకు ఆయన చేసిన ప్రయాణం, ప్రజాసేవకు అంకితమైన జీవితం ఒక నాయకుడు ఎలా ఉండాలో చూపించింది. ఆయనను స్మరించుకోవడం అంటే గతాన్ని పొగడడం మాత్రమే కాదు. రాజకీయాలకు విలువలు తిరిగి తీసుకురావాలనే సంకల్పం కూడా. దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి సందర్భంగా, ఆయన అందించిన రాజకీయ విలువలను స్మరించుకుంటూ సూరారం కాంగ్రెస్ శ్రేణులు శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం గ్రామశాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో కేట్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ నుంచి శాసనసభ పీఠం వరకు ఆయన చేసిన ప్రయాణం, ప్రజాసేవకు అంకితమైన జీవితం ఒక నాయకుడు ఎలా ఉండాలో నిరూపించిన మహానేత శ్రీపాదరావు అని ఆయనను స్మరించుకోవడం అంటే గతాన్ని పొగడడం మాత్రమే కాదు. రాజకీయాలకు విలువలు తిరిగి తీసుకురావాలనే సంకల్పం కూడా అని అన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని మంథని ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన శ్రీపాదరావు స్పీకర్‌గా పనిచేశారన్నారు. కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన శ్రీపాదరావు సర్పంచ్‌గా, సమితి ఉపాధ్యక్షుడిగా ఎల్ఎంబీ బ్యాంకు చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల శంకరమ్మ, ఉపసర్పంచ్ చల్ల చిన్నన్న, మాజీ ఉపసర్పంచ్ రమేష్ రెడ్డి, వార్డు మెంబర్ చల్ల మహేష్ రెడ్డి, కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముల్కల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చల్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తులసి మహేష్, చిన్నోల రాములు, గొడిశెల మనిష్, మరియూ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య బలోపేతంలో యువతే కీలకం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అపారమైన మేధోసంపత్తి కలిగిన యువత చదువు ఉద్యోగాల తో పాటు రాజకీయాల వైపు నాయకత్వం వైపు అడుగులు వేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వేదికగా జరిగిన జిల్లా స్థాయి యువ పార్లమెంట్ (ఙఱరీఱ్‌ పీబష్ట్రaతీaశ్‌ఖఎవత్‌) పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా సాగాయి. పార్లమెంటరీ విధానాలపై అవగాహన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పార్లమెంట్ సభ్యులుగా మారి సభా మర్యాదలను పాటిస్తూ దేశం ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలపై చర్చించారు. ప్రశ్నలు అడగడం సమాధానాలు చెప్పడం బిల్లులపై చర్చ వంటి అంశాల్లో తమ ప్రతిభను చాటారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంట్ పనితీరు చట్టాల తయారీ ప్రక్రియపై యువతకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం.

దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమైనదాని కార్యక్రమ ముఖ్య అతిథి జిల్లా మహిళా ప్రాంగణ సంక్షేమ అధికారినీ వేల్పుల విజేత అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవలం ఓటు వేయడమే కాకుండా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. సమస్యలను ప్రశ్నించే తత్వం, విశ్లేషణాత్మక ఆలోచనలు యువతను ఉత్తమ నాయకులుగా తీర్చిదిద్దుతాయనీ కొనియాడారు ప్రజాస్వామ్య రక్షణ కోసం రాజ్యాంగ విలువలపై అవగాహన పెంచుకోవడం ద్వారానే పటిష్టమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించగలం అన్నారు. అనంతరం 36 వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు మాట్లాడుతూ రాజకీయాల్లోకి రావడం ద్వారానే నిజాయితీ గల నాయకుడు తయారు అవుతారని అన్నారు జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 5 గురినీ ప్రథమ స్థానం ఎం అఖిల, ద్వితీయ స్థానం లావణ్య, తృతీయ స్థానం ఎం డి నదియా హసీన్, 4వ స్థానం పి హనుమంత్, 5వ స్థానం ఎస్ కె హుస్సేన్ బీ విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. మరో 5 గురు ప్రతిభ సర్టిఫికేట్ అందజేశారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారిని జాతీయ స్థాయి యువ మాక్ పార్లమెంట్ (ఙఱరీఱ్‌ పీబష్ట్రaతీaశ్‌ఖఎవత్‌) కు ఎంపిక చేస్తారనీ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి తెలిపారు. ప్రతినిధులు దేశ రాజధాని ఢిల్లీలో తమ గళాన్ని వినిపించే అవకాశం లభిస్తుంది. విజేతలను అభినందిస్తూ వారు జాతీయ స్థాయిలో కూడా రాణించాలని వారు ఆకాంక్షించారు. వికాసిత్ భారత్ ప్రోగ్రామ్ ఆఫీసర్ భాను చందర్ నేతృత్వంలో కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ ఏ జె రామారావు ఐ క్యూ ఎ సి కో ఆర్డినేటర్ అసోసియేట్ ప్రొఫెసర్ ప్రవీణ్ జ్యూరీ సభ్యులు రాజనీతి శాస్త్ర అధ్యాపకులు బి వెంకటేశ్వర రెడ్డి ఎస్ ఆర్ అండ్ బిజి ఎన్ ఆర్ అధ్యాపకులు డాక్టర్ డి ధనమూర్తి రాజనీతి శాస్త్ర అధ్యాపకులు రవి వర్ధన్ జ్యూరీ సభ్యులు తెలుగు



# ఎస్సీ వర్గీకరణ పోరాట అమరులకు ఘన నివాళులు

**ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగ స్వామి మాదిగ**

**చౌటుప్పల్,మార్చి01, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ చౌటుప్పల మండల కమిటీ అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ... రాజ్యాంగబద్ధంగా అమలవుతున్న ఎస్సీ రిజర్వేషన్లను ఏ,బి,సి,డి లుగా వర్గీకరించాలని, ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించకుండా అనాటి ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న కాలంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మాదిగల ఆగ్రహానికి గురై గాంధీభవపై దాడి చేసిన ఘటనలో ప్రమాదావశత్తు 90% కాలి తీవ్రంగా గాయపడి మృతి చెందిన ఎమ్మార్పీఎస్ మాదిగ జాతి యుద్ధ వీరులైన పొన్నాల సురేంద్ర మాదిగ, దామోదర్ మాదిగ,మహేష్ మాదిగ, మరియు హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడిలో భాగంగా పోలీస్ లాఠీ చార్జీలో గాయపడి మృతి చెందినభారతి మాదిగ,గారి పోరాటాలు మాదిగ జాతి ఎప్పుడు మర్చిపోదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేడి యాదయ్య,మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర




నాయకులు ఊదరి వెంకటేష్ మహజన్, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు బోయ మల్లేష్, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు సుక్క అర్జున్ మాదిగ,సామాజిక ఉద్యమకారుడు కట్టెల లింగస్వామి, ఎం జె ఎఫ్ మండల అధ్యక్షులు ఆరుట్ల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ తల సింగారం గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కిరణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాజ్ పేరియర్, విహెచ్ పిఎస్ జిల్లా నాయకులు గడ్డం ప్రభాకర్, బద్రి గాలయ్య, బోయ సృజన్ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు పిర్యాదు: రోడ్లపై తోపుడు బండ్ల వల్ల ట్రాఫిక్ సమస్యలు

**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్ (హైదరాబాద్):** వీధి వ్యాపారులు వందల సంఖ్యలో రోడ్లపై తోపుడు బండ్లు ఏర్పాటు చేయడం వల్ల సర్వీస్ రోడ్డు పూర్తిగా రద్దీగా మారాయని కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర నాయకుడు గట్ట రవీంద్ర (హైటెక్ రాము)పేర్కొన్నారు. ఆర్కే పురం డివిజన్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ నుంచి చైతన్యపురి వరకు ఉన్న సర్వీస్ రోడ్డు ఇరుపకళ తోపుడు బండ్లు ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని సోమవారం ఎల్బీనగర్ జోన్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కృష్ణకుమారి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 9వ తేదీన కూడా సరూర్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ కు కూడా ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. సర్వీస్ రోడ్డుతో పాటు నాగోలు కొత్తపేట మహాలక్ష్మి, ఓమ్ని ఆసుపత్రి రోడ్డులో తెల్లవారుజాము నుంచి ఉదయం 9:30 గంటల వరకు వందలాది పండ్ల వాహనాలు రోడ్డుపైనే వ్యాపారాలు చేస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల కోసం వెళుతున్న విద్యార్థులకు మహాలక్ష్మి థియేటర్, ఓమ్ని ఆసుపత్రి, బి జె ఆర్ భవన్, చైతన్యపురి, సర్వీస్ రోడ్ల వద్ద తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. పండ్ల వ్యాపారుల వాహనాల వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతుండడంతో ఇంటర్ విద్యార్థులు సమయానికి పరీక్షా



కేంద్రాలకు చేరుకోలేకపోతున్నారని వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నడిరోడ్డుపై ప్రతిరోజు కోట్లాది రూపాయల వ్యాపారం చేస్తూ ట్రాఫిక్ సమస్యకు కారణం అవుతున్న వాహనాలు, వెంటనే తొలగించాలని, భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజావాణిలో విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

# సహజసిద్ధమైన రంగులతో హోళీ సంబరాలు జరుపుకోవాలి

హోలీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుభాకాంక్షలు తెలిపుతూ హోలీ పండుగను సాంప్రదాయబద్ధంగా,పరస్పర గౌరవంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు.హోలీ వేడుకల సందర్భంగా సహజసిద్ధమైన రంగులను మాత్రమే ఉపయోగించాలని, హానికరమైన రసాయనిక రంగులను వాడకూడదని సూచించారు.ఇతరులకు ఇబ్బందులు కలిగించే విధంగా బలవంతంగా రంగులు చల్లడం,నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలు చేయరాదని హెచ్చరించారు.ప్రార్థనా మందిరాలు,ప్రజా ప్రదేశాలు,రహదారులపై వాహనదారులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించవద్దని తెలిపారు. ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇందుకోసం షీ టీమ్ బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ప్రధాన కూడళ్లలో మరియు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నిఘా బృందాలను ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు.పండుగ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని,జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లకూడదని,చిన్నపిల్లలను అటువంటి ప్రదేశాలకు తీసుకెళ్లరాదని విజ్ఞప్తి చేశారు. లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.



# మిర్యాలగూడలో అంతరిక్ష గెలాక్సీ షో

**శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో విద్యార్థులకు విశేష అనుభూతి**

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 2:** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్లో సోమవారం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 'అంతరిక్ష గెలాక్సీ షో'ను నిర్వహించారు. ఇన్ఫినిటీ ఆర్ట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రదర్శన విద్యార్థుల్లో ఆసక్తిని రేకెత్తించింది.అంతరిక్షంలోని గ్రహాలు, ఉపగ్రహాలు ఎలా పరిభ్రమిస్తాయో ప్రత్యక్ష నమూనాల ద్వారా చూపించారు. అలాగే మానవ జీవన పరిణామ సిద్ధాంతాన్ని క్రమానుగత దృశ్య రూపంలో ఆవిష్కరించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. విజ్ఞానంతో పాటు వినోదాన్ని కలగలిపిన ఈ గెలాక్సీ షో చిన్నారులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు అంతరిక్ష రహస్యాలపై విస్తృత అవగాహన పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెన్నూరు రవికుమార్ తెలిపారు. ఇలాంటి శాస్త్రీయ ప్రదర్శనలు పిల్లల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెంచుతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఇన్ఫినిటీ సభ్యుడు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టేకు కలప పట్టివేత.. నిందితుడు పరారీ

**దండేపల్లి :** అటవీ శాఖ అధికారులు అక్రమ కలప రవాణాపై ఉక్కుపాదం మోపారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఊట్ల గ్రామ పరిసరాల్లో తనిఖీలు చేపట్టిన అటవీ సిబ్బంది, అక్రమంగా తరలిస్తున్న టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే ఊట్ల గ్రామం నుండి ఒక వ్యక్తి తన స్ప్లెండర్ మోటార్‌సైకిల్‌పై నాలుగు టేకు రఫ్ స్క్వేర్స్‌ను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు అధికారులకు సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన అటవీ శాఖ సిబ్బంది నిందితుడిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. అయితే, దూరం నుంచే అధికారులను గమనించిన నిందితుడు, కలపతో ఉన్న బైక్‌ను అక్కడే వదిలేసి అడవిలోకి పరారయ్యాడు. స్వాధీనం చేసుకున్న కలప నిందితుడు వదిలి వెళ్లిన వాహనాన్ని పరిశీలించగా, అందులో 0.180 క్యూబిక్ మీటర్ల పరిమాణం కలిగిన 4 టేకు రఫ్ స్క్వేర్స్ లభించాయి. వీటి అంచనా విలువ సుమారు రూ. 25,000/- ఉంటుందని అధికారులు వెల్లడించారు. ఈ దాడుల్లో ఎఫ్.ఎస్.ఓ, రాజేందర్, ఎఫ్.బి.ఓ మధుకర్,బేస్ క్యాంపు వాచర్ చిన్నయ్య పాల్గొన్నారు. స్వాధీనం చేసుకున్న కలపను, మోటార్‌సైకిల్‌ను తదుపరి విచారణ నిమిత్తం రేంజ్ కార్యాలయానికి తరలించారు.



# కుల దురహంకారహత్యలను, అంతకులకు కొమ్ముకాస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

-డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు
-దేవుడి దర్శనానికి వెళ్తే సహించని అగ్రకులపెత్తందారులు.
-పెత్తందార్ల దాష్టకానికి పసిపాప బలి.



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో కీర్తన కుటుంబంపై దాడి చేసి, 2నెలల పసిపాపని హత్య చేసిన పెత్తందారులందరినీ వెంటనే అరెస్టు చేయాలి వారిపై హత్యా నేరం కేసు పెట్టి కఠినంగా శిక్షించాలి. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన కుల దూరహంకార దాడులను, హత్య ను ఖండిస్తూ పెత్తందారులను కఠినంగా శిక్షించాలని నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ ప్రదర్శన కార్యక్రమం మండలంలోని అనాసాగరం ముతాపురం గ్రామాల్లో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగాడివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుల దూరహంకార హత్యలను అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అన్నారు, దీనికి నిదర్శనం నాగర్ కర్నూల్ ఘటనని అన్నారు, దైవదర్శనానికి వెళ్లిన కీర్తి అనే మహిళ తన రెండు నెలల పసి పాప మరియు తమ్ముడు తో సహా దర్శనానికి వెళ్తే దర్శనానికి టికెట్ తీసుకొని రావాలి అని అన్నారు టికెట్ ఇవ్వండి డబ్బులు ఇస్తామని కీర్తి అడగటం తో అక్కడ ఉన్నటువంటి పెత్తందారులు రెడ్డి కులాస్తులు మహిళా ని చూడకుండా ఆమెని అపహ పదజాలంతో దూషించి తన తమ్ముడిని గదిలో బంధించి రెండు నెలల పసికందును కాలితో తన్నడంతో మరణించడం జరిగింది,మరణించిన చిన్నారి కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు స్థానిక సర్పంచ్ పై కేసు నమోదు చేయాలి అని అన్నారు, కేసుపై నిర్లక్ష్యం వహించిన సబ్ ఇన్స్పెక్టర్ మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిరసనలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి రాసాల నవీన్ డీవైఎఫ్ఐ పాలేరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు భూక్య వనజ రాథోడ్ ఒక్కంతల ప్రతాప్, జిల్లా కమిటీ సభ్యులు చీర్ల చక్రి, డివిజన్ కమిటీ సభ్యులు నగేష్ , సెల్వరాజ్ ,నాగార్జున్ మండల కమిటీ సభ్యులు గ్రామ అధ్యక్ష కార్యదర్శులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హోలీ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**



**సంస్థాన్ నారాయణపురం,మార్చి 02(క్రైమ్ మిర్రర్):** ప్రజలంతా హోలీ పండుగను సహజసిద్ధమైన రంగులతో, ఇతరుల అంగీకారంతో భద్రత ప్రమాణాలు పాటిస్తూ ప్రశాంతంగా సంతోషంగా నిర్వహించుకోవాలని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అన్నారు.నేడు హోలీ పండుగను పురస్కరించుకొని ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సంతోషాల నడుమ నిర్వహించుకోవాలని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కోరారు. ముఖ్యంగా ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని, రసాయన రంగులను ఉపయోగించవద్దని వారు పేర్కొన్నారు. హోలీ పండుగను సహజసిద్ధమైన రంగులతో ఇతరుల అంగీకారంతో భద్రత ప్రమాణాలను పాటిస్తూ ప్రశాంతంగా సంతోషంగా జరుపుకోవాలన్నారు. యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలను గమనిస్తూ వారికి సరైన పద్ధతిని తెలియజేయాలని సూచించారు.యువత కూడా అన్ని జాగ్రత్తలు పాటించాలని,సోదర భావంతో హోలీ పండుగను జరుపుకోవాలని తెలిపారు.గుర్తు తెలియని వారిపై, ప్రయాణికులపై రంగులు చల్లవద్దని సూచిస్తూ, సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ప్రజలందరికీ హోలీ శు భాకాంక్షలు తెలియజేశారు.

# మహిళా ఉద్యోగులకు 'పోష్' చట్టంపై అవగాహన పరీక్ష



**మందమర్రి, మార్చి 02: (క్రైమ్ మిర్రర్)** పని ప్రదేశాల్లో మహిళా ఉద్యోగుల రక్షణ, భద్రత, హక్కుల పట్ల ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అన్నారు. సోమవారం జీఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో మదర్ థెరిసా ఎడ్యుకేషనల్ అండ్ సోషల్ సర్వీస్ సొసైటీ సహకారంతో, అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఆధ్వర్యంలో 'పోష్'యాక్ట్-2013 పై మహిళా ఉద్యోగులకు అవగాహన పరీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జీఎం మహిళా ఉద్యోగులకు ప్రశ్నాపత్రాలను అందజేసి పరీక్షను స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ 2013 చట్టం ప్రకారం పని స్థలాలలో మహిళలకు ఎలాంటి లైంగిక వేధింపులు ఎదురైనా, ఇబ్బందులు కలిగినా భయం లేకుండా అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ప్రతి సంస్థలో మహిళలకు ఈ చట్టంపై పూర్తిస్థాయి అవగాహన ఉండాలనే ఉద్దేశంతోనే ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వ్రాత పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విజేతలను ఎంపిక చేసి, రాబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డి.జి.ఎం (పర్సనల్) అశోక్, మదర్ థెరిసా ఎన్.జీ.ఓ ప్రెసిడెంట్ కె. భువనేశ్వరి, అంతర్గత ఫిర్యాదుల కమిటీ సభ్యులు సరిత , నవనీత (ఎస్టేట్ ఆఫీసర్), రవళి (సీనియర్ పీఓ), సత్యనారాయణ (సీనియర్ పీఓ) తదితరులు పాల్గొన్నారు. పరీక్షా ఇన్విజిలేటర్స్ రూపలత, అనిత, రమణకుమారి (సింగరేణి హై స్కూల్) సత్యనారాయణ సీనియర్ పిఓ పాల్గొన్నారు.

# హోలీ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 02,(క్రైమ్ మిర్రర్):** ప్రజలంతా హోలీ పండుగను సహజ సిద్ధమైన రంగులతో ఇతరుల అంగీకారంతో భద్రత ప్రమాణాలను పాటిస్తూ ప్రశాంతంగా సంతోషంగా నిర్వహించుకోవాలని నారాయణపురం ఎస్ఐ జగన్ తెలిపారు. హోలీ పండుగను పురస్కరించుకొని ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. రసాయన రంగులను ఉపయోగించవద్దని పేర్కొన్నారు. యువత హోలీ పండుగ అనంతరం చెరువులో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. అలాగే వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటివి మానుకోవాలని కోరారు. గుర్తుతెలియని వారిపై, ప్రయాణికులపై రంగులు చల్లి వారిని ఇబ్బంది పెట్టవద్దని ఎస్ఐ జగన్ సూచించారు.

# రంగుల కేళి..!

స్నేహితులు, బంధువులు, ఆత్మీయులు, అనురాగాలను పంచుకుంటూ.. రంగులను చల్లుకునేందుకు సమాయత్తం అయ్యారు. కాముని పూర్ణిమ మంగళవారం రంగులమయం కానుంది. పండుగకు అవసరమయ్యే వివిధ రకాల రంగులు చల్లుకుంటారు. కుడుకల పేర్లు, చక్కెర బెండ్లు ఒకరినొకరు పంచుకుంటారు. హోలీ అనేది రంగుల పండగ. హిందువుల వసంత కాలంలో వచ్చే ఈపండుగను భారత దేశంలోనే కాకుండా నేపాల్, బంగ్లాదేశ్, ప్రవాస భారతీయులు సైతం జరుపుకుంటారు. పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ లలో ఈ పండుగను దోల్ యాత్ర, బసంత-ఉత్సబ్ అని అంటారు. హోలీ పండుగను బ్రాబ్ ప్రాంతంలో భగవంతుడైన కృష్ణునికి సంబంధిత ప్రదేశాలైన మధుర, బృందావనం, నందగాల్, బర్సానాలలో ఎంతో ఘనంగా జరుపుకుంటారు. దుల్ హేతి, దులంది, దులేంది అని కూడా పిలిచే ముఖ్యమైన రోజు హోలీ ఉత్సవం రోజున ప్రజలు రంగుల పొడిని, రంగు నీళ్లను ఒకరిపై ఒకరు జల్లుకుంటూ సంతోషంగా గడుపుతారు. హోలీ ముందు రోజున హిరణ్యకశ్యని చెల్లెలైన హోలీక అనే రాక్షసి బొమ్మకు నిప్పంటిస్తుంది. దీనిని హోలీక దాహన్, చోటి హోలీ అని కూడా అంటారు. హిరణ్యకశకుని చెల్లెలు హోలిక అనే రాక్షసి ప్రహ్లాదుడిని మంటలలో వేసినప్పుడు దైవాలీలలతో తప్పించుకుంటాడు. అందుకే భోగి మంటలు అంటిస్తారు. హోళిక ఈ మంటలలో దహనమవుతుంది. కానీ విష్ణువుకు పరమ భక్తుడైన ప్రహ్లాదుడు, అతని అపార భక్తితో ఎలాంటి గాయాలు కాకుండా తప్పించుకుంటాడు. మనరాష్ట్రంలో హోలీకదహన్ ను కామ దహనం అంటారు. ఇది సాధారణంగా శీతాకాలం చివర్లో ఫిబ్రవరి, మార్చి నెలల తదుపరి వారాల్లో వచ్చే చివరి ఫాల్గుణ మాసం పౌర్ణమి రోజున జరుపుకుంటారు. వయసుతో సంబంధం లేకుండా చిన్నా... పెద్దాలందరు ఎంతో సంతోషంగా హోలీ జరుపుకుంటారు.